ఆర్టీసీ ఉద్యోగులకు ఆహార ప్యాకెట్లు అందజేత

ఆహార ప్యాకెట్లు అందజేస్తున్న డీఎం ప్రసూనలక్ష్మి

నర్సంపేట, జనవరి 11 : పట్టణంలోని ఆర్టీసీ డిపోలో ఉద్యోగులకు శనివారం డిపో మేనేజర్ ప్రసూనలక్ష్మి చేతుల మీదుగా ఆహార ప్యాకెట్లను అందజేశారు. ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశాల మేరకు ఉద్యోగులకు ఆహార ప్యాకెట్లు అందజేసట్లు డీఎం తెలిపారు. పండుగ సందర్భంగా ప్రయాణికుల రద్దీ ఎక్కువగా ఉండడం వల్ల ఉద్యోగులకు భోజనం చేసే సమయం తక్కువగా ఉంటుందని భావించి వారికి భోజన సౌకర్యం కల్పించినట్లు పేర్కొన్నారు. ఆదివారం, ఈ నెల 17న కూడా ఆర్టీసీ ఉద్యోగులకు ఆహార ప్యాకెట్లు అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్ భవానీ, అసిస్టెంట్ ఇంజినీర్ ప్రభాకర్, సెక్యూరిటీ హెడ్ వీరారెడ్డి, ట్రాఫిక్ సూపర్‌వైజర్ డీఎస్ నారాయణ, ఎస్డీఐ వెంకటేశ్వర్లు, రవిందర్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగురాలికి ఆర్థికసాయం

ఆశకు ఆర్థికసాయం అందజేస్తున్న ప్రతినిధులు

రాయపర్తి, జనవరి 11 : మండల కేంద్రానికి చెందిన నిరుపేద చిత్రలేఖన కళాకారుడు మహ్మద్ యూసఫ్ పెద్ద కుమార్తె హసీనా అలియాస్ ఆశ పోలియోతో చిన్నతనంలోనే దివ్యాంగురాలిగా మారిపోయింది. హసీనా అచేతన స్థితి గురించి తెలుసుకున్న మండలంలోని మైలారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ జిల్లా నాయకుడు పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి తన ప్రతినిధులతో శనివారం రూ.25వేల ఆర్థికసాయం అందజేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు భూక్యా సురేందర్, రాథోడ్‌నాయక్, గజవెల్లి ప్రసాద్, మహ్మద్ అప్రఫ్‌పాష, కోల సంపత్, నేతావత్ శ్రీధర్, దేదావత్ ఉపేందర్, గట్టు ప్రవీణ్, కోట భిక్షపతి, మసీద్-ఏ-నూర్ సదర్ సాహెబ్ మహ్మద్ హుస్సేన్, సల్మాన్, పర్వతాలు పాల్గొన్నారు.

'సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలి'

కాశీబుగ్గ, జనవరి11 : నిర్వీర్యమవుతున్న సహకార వ్యవస్థను కాపాడేందుకు తక్షణమే చేనేత సహకార సంఘాలకు ప్రజాస్వామ్య యుతంగా ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. చేనేత పరిశ్రమ అభివృద్ధికి, కార్మికుల సంక్షేమానికి రూ.వెయ్యి కోట్లతో సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, నేతన్నలు ఉత్పత్తి చేసిన వస్త్రాలన్నింటినీ టెస్కో ద్వారా కొనుగోలు చేయాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నేతన్నలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వైకుంఠ ఏకాదశి సందర్భంగా తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్-వాణి దంపతులు శుక్రవారం రాత్రి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. నియోజకవర్గ ప్రజలు సంతోషంగా ఉండాలని స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.
- గిర్మాజీపేట

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, GUDIPELLY DHARMA REDDY (Old Name) S/o GUDIPELLY CHANDRA REDDY, R/o H.No. 2-86, NACHINAPALLE, DUGGONDI, WARANGAL District 506331,TS. Have changed my name as GUDIPELLI DHARMAREDDY (New Name) S/o GUDIPELLY CHANDRA REDDY.
NTW-000

PLOTS FOR SALE

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

వృద్ధాశ్రమము

★హన్మకొండ వడ్డేపల్లి నందు ఆధునిక వసతులతో గత పది సంవత్సరాల నుండి 50 మంది వృద్ధులకు సేవలు అందిస్తూ నూతనంగా బ్లాకు అందుబాటులోకి తేవడం జరిగింది. సంప్ర: సెల్: 9848444020, 9110551507
NTW-326547

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

ప్రారంభానికి నోచుకోని పాకాల ఆడిటోరియం

- 14 నెలలు కావొస్తున్న ఒక్క అడుగు ముందుకు పడలేదు
- అభివృద్ధిపై దృష్టి పెట్టని కాంగ్రెస్ ప్రభుత్వం
- నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

పాకాల ఆడిటోరియాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు

నర్సంపేట, జనవరి 11 : కోట్లాది రూపాయలతో నిర్మించిన పాకాల ఆడిటోరియం ప్రారంభానికి నోచుకోలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ 8వ వార్డులో బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మించిన, ప్రారంభోత్సవానికి నోచుకోని పాకాల ఆడిటోరియాన్ని శనివారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పలువురు కౌన్సిలర్లు, నాయకులతో కలిసి పెద్ది సుదర్శన్‌రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేట పట్టణ అభివృద్ధిలో భాగంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో టఫిడ్‌కో నిధులు తీసుకొచ్చి ఏసీ ఆడిటోరియం నిర్మించినట్లు తెలిపారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజల సౌకర్యార్థం పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలకు తక్కువ ధరకే ఏసీ ఆడిటోరియం వినియోగించుకునేలా చర్యలు చేపట్టామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో 95శాతం పనులు పూర్తి చేసినట్లు చెప్పారు. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారిక రివ్యూలు, సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు గాను సెంట్రల్ ఏసీతో కూడిన ఆడిటోరియం ఏర్పాటుకు కృషి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సంపేట ఎమ్మెల్యేగానీ, మున్సిపల్ శాఖను గుప్పిట్లో పెట్టుకున్న సీఎంగానీ ఒక్కసారి నర్సంపేట వైపు కన్నెత్తి చూడకపోవడం దారుణమన్నారు. 14 నెలలు గడుస్తున్నా ఆడిటోరియం పనులు ఒక్క అంగుళం కూడా ముందుకు సాగకపోవడం బాధాకరమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏసీ ఆడిటోరియానికి రూ.6.50కోట్లు కేటాయించినట్లు చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ దాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకరాక పోవడం సిగ్గు చేటన్నారు. కాంగ్రేస్ పార్టీకి అభివృద్ధి మీద దృష్టిలేదని, కేవలం కాంట్రాక్టర్లపైనే దృష్టి ఉందన్నారు. టఫిడ్‌కో నిధులన్నీ దొంగ జీవోలని తప్పుడు ప్రచారం చేసిన నేతలు నేడు టెండర్ల రూపంలో వాళ్ల సొంత ఏజెన్సీతో ఎలా పనులు చేస్తారని ప్రశ్నించారు. పాకాల ఆడిటోరియం, వెజ్, నాన్‌వెజ్, ఫిష్ మార్కెట్ కూడా ఒకే జీవోలో ఉన్నవేనన్నారు. రూ.7కోట్ల నిధులతో తీసుకొచ్చిన కోల్డ్ స్టోరేజ్ సౌకర్యాలు ఉన్న మార్కెట్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకరాకపోవడం ఎంతవరకు సమంజసమన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో తెచ్చిన రూ.50కోట్ల నిధులను ఇప్పటి వరకు ఖర్చు చేయలేదని దుయ్యబట్టారు. నర్సంపేట నియోజకవర్గ ప్రజలపై జిల్లా యంత్రాంగానికి ఏమాత్రం పట్టింపు లేదని, కలెక్టర్ కూడా ఒక్కసారి ఇటువైపు చూడలేదన్నారు. టఫిడ్‌కో నిధులకు చైర్మన్‌గా ఉన్న కలెక్టర్ ఆశ్చర్యకర సమాధానాలు చెబుతున్నారని, తక్షణమే స్పందించి పాకాల ఆడిటోరియాన్ని అందుబాటులోకి తీసుకరావాలని పెద్ది కోరారు. పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, లేదంటే ఆగిపోయిన పనుల వద్ద బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో నర్సంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు నాగెళ్లి వెంకట నారాయణగౌడ్, వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ నల్లా మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజ్, బండి రమేశ్, చంద్రమౌళి, పెండెం వెంకటేశ్వర్లు, పెండ్యాల యాదగిరి, నాగిశెట్టి ప్రసాద్, ప్రభాకర్, రవి, రాజు, రమేశ్, సారంగం, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చోరీకి పాల్పడిన వ్యక్తి అరెస్ట్

ఖానాపురం,జనవరి 11 : తాళం వేసిన ఇంట్లో చోరీకి పాల్పడిన వ్యక్తిని శనివారం పోలీసులు అరెస్ట్ చేసి అతడి వద్ద నుంచి చోరీ సొత్తును రికవరీ చేశారు. ఎస్సై రఘుపతి కథనం ప్రకారం.. అశోక్ నగర్ గ్రామానికి చెందిన కల్లెపు వెంకటనారాయణ డిసెంబర్ 23న మహబూబాబాద్ జిల్లా కురవి మండలంలోని తిరుమలపురానికి వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లాడు. కాగా, ఈ నెల 6న అతడి ఇంటి తలుపులు తెరచి ఉండడాన్ని చుట్టుపక్కల వారు గమనించి వెంకటనారాయణకు ఫోన్‌లో సమాచారం అందించారు. వెంటనే అతడు ఇంటికి చేరుకుని ఇంట్లో పరిశీలించగా బీరువా తెరచి, అందులోని 13 గ్రాముల బంగారు ఆభరణాలు, 32 తులాల వెండి ఆభరణాలు చోరీకి గురైనట్లు గమనించాడు. అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. శనివారం మండలకేంద్రంలోని ఒకటో బస్టాండ్ సెంటర్‌లో పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా నర్సంపేట వడ్డెర కాలనీకి చెందిన రాపోలు చింటు అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించగా అశోక్‌నగర్‌లో చోరీ చేసిన విషయం బయటపడింది. దీంతో అతడి వద్ద నుండి 30 గ్రాముల వెండి ఆభరణాలు, రూ.10వేల నగదును స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు. చోరీ జరిగిన వారం రోజుల్లోనే కేసును ఛేదించి సొత్తును రికవరీ చేసిన పోలీసులను ఉన్నతాధికారులు, గ్రామస్తులు అభినందించారు.

బాధితుడిని దవాఖానకు తరలిస్తున్న పోలీసులు

ఆత్మహత్యాయత్నం చేసిన యువకుడిని కాపాడిన పోలీసులు

దుగ్గొండి, జనవరి 11 : కుటుంబ కలహాలతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నం చేయబోగా అతడిని పోలీసులు కాపాడిన ఘటన దుగ్గొండి మండలంలో జరిగింది. ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు కథనం ప్రకారం.. మండలంలోని గుండ్లపహాడ్ శివారు బట్టు తండా గ్రామానికి చెందిన తేజవత్ ప్రకాశ్(30) శనివారం మండల కేంద్రంలో చెరువు కట్టపై పురుగుల మందు డబ్బాతో ఉండగా స్థానికులు 100కు కాల్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే స్పందించిన దుగ్గొండి కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేశ్ ఘటన స్థలానికి చేరుకొని అతడికి కాపాడారు. స్థానిక ప్రభుత్వ దవాఖానలో ప్రథమ చికిత్స అందించి, అనంతరం 108లో అంబులెన్స్‌లో వరంగల్ ఎంజీఎం దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. అనంతరం బాధిత వ్యక్తి కుటుంబసభ్యులను స్టేషన్‌కు పిలిచి కౌన్సెలింగ్ ఇచ్చినట్లు చెప్పారు. ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని ఎస్సై పేర్కొన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

గీసుగొండ, జనవరి 11 : పేకాడుతున్న ఆరుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నట్లు సీఐ పవన్‌కుమార్ తెలిపారు. గ్రేటర్ 16వ డివిజన్ కీర్తినగర్ కాలనీలో శనివారం కొంత మంది పేకాడుతున్నారనే సమాచారంతో అక్కడికి వెళ్లి పట్టుకున్నట్లు పేర్కొన్నారు. పట్టుబడిన వారిలో వరంగల్ కాశీబుగ్గకు చెందిన పల్లకొండ రాజ్‌కుమార్, చింత మంధు, వంగరి సుమన్, ఒంట్రాతి మహేశ్, పల్లకొండ సాంబరాజు, మేకమల్ల వెంకటేశ్ ఉన్నట్లు తెలిపారు. వారి నుంచి రూ 29,130 నగదుతో పాటు 7 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని, కేసు నమోదు చేసినట్లు వివరించారు.

ప్రజలకు పోలీసుల జాగ్రత్తలు

నల్లబెల్లి, జనవరి 11 : సంక్రాంతి పురస్కరించుకుని ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నల్లబెల్లి బస్టాండ్ ఆవరణతో పాటు అన్ని గ్రామాల్లో మైక్‌సెట్‌తో శనివారం అవగాహన కల్పించారు. ఊళ్లకు వెళ్లే వారు పోలీసులకు ముందస్తుగా సమాచారం ఇవ్వాలని, ఇంట్లో విలువైన వస్తువులు వెంట తీసుకెళ్లాలని సూచించారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామాల్లో అనుమానాస్పదంగా సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై లక్ష్మారెడ్డి, కానిస్టేబుళ్లు విజయ్, బాలు పాల్గొన్నారు.

సమన్వయంతోనే ఫలితాలు సాధ్యం

- డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్
- జిల్లా ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్ష

సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్ర నాయక్

వరంగల్ చౌరస్తా, జనవరి 11 : ప్రతి ఉద్యోగి సమన్వయంతో పని చేస్తేనే అనుకున్న లక్ష్యాలు, ఫలితాలు సాధించడం సాధ్యమవుతుందని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్ అన్నారు. శనివారం వరంగల్ ఐఎంఏ హాల్‌లో వరంగల్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివ రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని ఆరోగ్య కార్యక్రమాలు, సేవలపై సమీక్షించారు. ప్రొగ్రాంల వారీగా వైద్యాధికారుల నుంచి వివరాలను సేకరించి ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా కొనసాగుతున్న వైద్యసేవలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా సాగుతున్న ఆరోగ్య సేవల సమన్వయ లోపంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మాతాశిశు సంరక్షణ, సంక్రమిత, అసంక్రమిత వ్యాధుల నియంత్రణ, ఇమ్యూనైజేషన్, కుష్టు, క్షయ ఆరోగ్య కార్యక్రమాల్లో ఆశ కార్యకర్తలు, ఆరోగ్య కార్యకర్తలను సమన్వయం చేయడంలో సూపర్‌వైజర్లు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నిర్లక్ష్యం చేసిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. కార్యక్రమంలో ప్రొగ్రాం అధికారులు డాక్టర్ పద్మజ, డాక్టర్ రవీందర్, డాక్టర్ విజయ్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ మోహన్‌సింగ్, ఫిజియోథెరపిస్టు డాక్టర్ నర్సింహారెడ్డి, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలపై ఎన్‌హెచ్ఎం సిబ్బంది వినతి

నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎన్‌హెచ్ఎం కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్ ఖన్నా ఆధ్వర్యంలో డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ డాక్టర్ రవీంద్రనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పని చేస్తున్న 17,514 మంది ఉద్యోగులకు సమానపనికి సమాన వేతనం అమలు చేయాలని కోరారు. ఏడు నెలలుగా విడుదల కాని పీఆర్‌సీ ఏరియల్స్‌ని విడుదల చేయాలని, ఏటా 35 సాధారణ సెలవు దినాలను మంజూరు చేయాలని, ఉద్యోగులందరికీ 30 శాతం వెయిటేజ్ వర్తింపజేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూకల అంజి, వరంగల్ అర్బన్ హెల్త్ సెంటర్స్ ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ అడ్వైజర్ వైకుంఠం, ఎం శ్రీనివాస్‌బాబు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మురళి

నర్సంపేట, జనవరి 11 : తెలంగాణ వడ్డెర సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సంపేటకు చెందిన బొంత మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శనివారం సాయంత్రం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లపు సమ్మయ్య చేతుల మీదుగా మురళికి నియామక పత్రం అందించారు.

నేతన్న పథకాలకు నిధులు

కాశీబుగ్గ, జనవరి11 : చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తెలంగాణ చేనేత అభయ హస్తం పథకానికి రూ.168 కోట్లు విడుదల చేసినట్లు చేనేత, జౌళిశాఖ సహాయ సంచాలకుడు జీ రాఘవరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకాలు జియో ట్యాగ్ నెంబర్ కలిగిన చేనేత, మరమగ్గాల కార్మికులకు వారి అనుబంధ కార్మికులకు వర్తింపజేయనున్నట్లు పేర్కొన్నారు. ఇవి ఫిబ్రవరి నుంచి అమలులోకి వస్తుందని వివరించారు.

పోస్టర్లు ఆవిష్కరిస్తున్న టౌన్ సీఐ రమణమూర్తి

మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

నర్సంపేట, జనవరి 11 : మానవ అక్రమ రవాణాను అరికట్టడంతో ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని నర్సంపేట టౌన్ సీఐ రమణమూర్తి అన్నారు. శనివారం పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవాన్ని పురస్కరించుకొని రూపొందించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ అపరిచితుల విషయంలో మహిళలు, ఆడపిల్లలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సమస్య ఉంటే వెంటనే 100, 1098 హెల్ప్‌లైన్లకు సమాచారం అందించాలన్నారు. ఎస్సై రవికుమార్, గిరగాని సుదర్శన్‌గౌడ్, బెజ్జంకి ప్రభాకర్ పాల్గొన్నారు.

క్రీడలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయి

పోటీలను ప్రారంభిస్తున్న కోమాండ్ల గోపాల్‌రెడ్డి

నర్సంపేట, జనవరి 11 : క్రీడలు ప్రతి ఒక్కరిలో స్నేహభావాన్ని పెంపొందిస్తాయని బీఆర్ఎస్ మండల క్లస్టర్ ఇన్‌చార్జి కోమాండ్ల గోపాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కమ్మపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి క్రికెట్ పోటీలను గోపాల్‌రెడ్డి ప్రారంభించి, మాట్లాడారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, ప్రతి క్రీడాకారుడు ఓటమిని స్ఫూర్తిగా తీసుకొని గెలుపు కోసం కృషి చేయాలన్నారు. విజేతలకు నగదుతో కూడిన బహుమతులు అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వల్గుబెల్లి రంగారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మిట్టగడపల తిరుపతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మిట్టగడపల మల్లయ్య, చిరంజీవి, హరిప్రసాద్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొమ్ముక రవి, నాయకులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

గీసుగొండ, జనవరి 11 : ఎన్నికల సమయంలో బ్రాహ్మణులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని రాష్ట్ర అర్చక సమాఖ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గంగు ఉపేంద్రశర్మ అన్నారు. సంక్రాంతిని పురస్కరించుకుని గ్రేటర్ 15వ డివిజన్ గొర్రెకుంటలోని బ్రాహ్మణ భవన్‌లో శనివారం ముగ్గుల పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఉపేంద్రశర్మ మాట్లాడుతూ బ్రాహ్మణ పరిషత్‌ను పునరుద్ధరించడానికి బ్రాహ్మణులంతా ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచాలన్నారు. కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్‌కుమార్, గౌరవ అధ్యక్షుడు హరిహరప్రసాద్ పాల్గొన్నారు.

నర్సంపేటలో..

నర్సంపేట : పట్టణంలోని స్వామి వివేకానంద కాలనీలో శనివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు ముగ్గులు వేసి, విజేతలకు బహుమతులు అందించారు. అలాగే, కాలనీలో భోగి మంటలు వేశారు. కార్యక్రమంలో కాలనీవాసులు మోతె ఇంద్రసేనారెడ్డి, నాగిశెట్టి ప్రసాద్, కమలాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గీసుగొండ : మహిళలకు బహుమతులు ప్రదానం చేస్తున్న గంగు ఉపేంద్రశర్మ

నర్సంపేట : వివేకానంద కాలనీలో భోగి మంటలు వేస్తున్న కాలనీవాసులు

కోనారెడ్డి చెరువు నీటి విడుదల

వర్ధన్నపేట, జనవరి 11 : నియోజకవర్గ కేంద్రానికి చెందిన కోనారెడ్డి చెరువు నీటిని యాసంగి పంట కోసం శనివారం ఎమ్మెల్యే నాగరాజు విడుదల చేశారు. చెరువు కింద 100 ఎకరాల వరకు యాసంగిలో వరి పంట సాగవుతుందని అధికారులు టైబందీ నిర్ణయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నీరు వృథాకాకుండా రైతులు పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆంగోత్ అరుణ, ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, కమ్మగోని ప్రభాకర్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్నారం దర్గా ఉర్సు పోస్టర్ ఆవిష్కరణ

పర్వతగిరి : మండలంలోని ప్రసిద్ధ అన్నారం షరీఫ్ దర్గాలో ఈ నెల 16, 17 తేదీల్లో నిర్వహించే ఉర్సును విజయవంతం చేయాలని కోరుతూ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే నాగరాజుకు దర్గా నిర్వాహకులు ఆహ్వాన పత్రిక అందించారు. కార్యక్రమంలో వెంకట్‌రెడ్డి, బోంపెల్లి దేవేందర్‌రావు, పిన్నింటి అనిల్ రావు, సింగ్‌లాల్, జాటోత్ శ్రీనివాస్, సారంగపాణి, రాపోలు రవీందర్, శ్రీనివాస్, వెంకన్న, రాజు పాల్గొన్నారు.

గిర్మాజీపేట: ఓబన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పుష్పలత

ఘనంగా ఒడ్డె ఓబన్న జయంతి

గిర్మాజీపేట/నర్సంపేట, జనవరి 11 : తొలి స్వాతంత్ర్య సమరయోధుడు ఒడ్డె ఓబన్న జయంతిని జిల్లాలో శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఏ పుష్పలత తన కార్యాలయంలో ఓబన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సహాయ అధికారి శంకరయ్య, వడ్డెర కుల సంఘం నాయకులు పల్లపు సమ్మయ్య, జిల్లా అధ్యక్షుడు బొంత ఐలయ్య, ప్రతాప్, శివరాత్రి ప్రదీప్, పల్లపు లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అలాగే, నర్సంపేటలోని 15వ వార్డు పాకాలరోడ్డులో స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డెర ఓబన్న జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబన్న విగ్రహానికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, కౌన్సిలర్ ఓర్సు అంజలి-అశోక్, పెండెం రామానంద్, రాజేందర్, సాంబయ్య, ఓర్సు సాంబయ్య, ఓర్సు తిరుపతి, నాగరాజు, విష్ణు, కొంరయ్య, వెంకన్న, మురళి, రాజు, వెంకటస్వామి, సాయమ్మ పాల్గొన్నారు.